క్లుప్తంగా

విద్యార్థినికి ఆర్థిక సాయం



విద్యార్థినికి ఆర్థిక సాయం అందిస్తున్న క్లబ్ సభ్యులు

చీరాల అర్బన్: పేద విద్యార్థిని చదువు నిమిత్తం రోటరీ సభ్యుడు, న్యాయవాది బండారుపల్లి హేమంత్‌కుమార్ ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం స్థానిక రోటరీ క్లబ్‌లో రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు, న్యాయవాది బండారుపల్లి హేమంత్‌కుమార్ గుంటూరులో ఎల్‌ఎల్‌బీ నాలుగో సంవత్సరం చదువుతున్న వేటపాలేనికి చెందిన కంచర్ల ద్వారక అనే పేద విద్యార్థిని ఫీజు నిమిత్తం రూ.15 వేల సాయం అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, బి.హేమంత్‌కుమార్, పోలుదాసు రామకృష్ణ, దోగుపర్తి వెంకటసురేష్, జీవై ప్రసాద్, ఎస్‌వి స్వామి, ఎంవి రామారావు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

దేశ రక్షణలో యువత పాత్ర అమోఘం



గౌరవ వందనం స్వీకరిస్తున్న హెచ్‌ఎం పేరిరెడ్డి

ఇంకొల్లు (చినగంజాం): దేశ రక్షణలో యువత పాత్ర అమోఘం అని హెచ్‌ఎం పిడవర్తి పేరిరెడ్డి అన్నారు. ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాల నందు 76వ ఎన్‌సీసీ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ అనేది బ్రిటీషు కాలం నుంచి దేశంలో ఉందని, దేశ మొదటి ప్రధాని ఎన్‌సీసీ విధానంపై పూర్తిగా పరిశీలన చేసి దేశంలో శిక్షణ అవసరం అని గుర్తించి ప్రవేశ పెట్టారన్నారు. ఎన్‌సీసీ శిక్షణ వలన కలిగే లాభాలను వివరించి చదువులో, ఉద్యోగాల్లో ఎన్‌సీసీ శిక్షణ వలన కలిగే సౌకర్యాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఎన్‌సీసీ కేర్ టేకర్ బండారు అనిల్ కుమార్, కంబాలపాటి నర్సయ్య, పంచాయతీ సిబ్బంది, చందలూరు అఖిల్ పాల్గొన్నారు.

నేడు అంజన్నకు లక్ష తమలపాకుల పూజ

అద్దంకి రూరల్: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి వారికి కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం లక్ష తమలపాకులతో పూజ నిర్వహించనున్నట్లు ఆదివారం దేవస్థాన కార్య నిర్వాహణాధికారి టి. సుభద్ర ఒక ప్రకటనలో తెలిపారు. పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

భయాన్ని పోగొట్టేందుకే మోడల్ పరీక్ష



పరీక్షను పరిశీలిస్తున్న డేవిడ్ పాల్

బల్లికురవ: విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు ముందస్తుగా నిర్వహిస్తున్న ఎన్‌ఎమ్‌ఎమ్‌ఎస్ మోడల్ పరీక్ష ఎంతో దోహదపడుతుందని స్కూల్ అసిస్టెంట్స్ అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి కె. డేవిడ్‌పాల్ వెల్లడించారు. ఆదివారం బల్లికురవ, సంతమాగులూరు మండలాలోని ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్థానిక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మోడల్ పరీక్షను ఆయన పరిశీలించారు. వివిధ పాఠశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు పరీక్షల చీఫ్ ఎస్‌ఎ రహమాన్ తెలిపారు. 180 మార్కులకు ఈ పరీక్ష నిర్వహించగా కొప్పరపాడు ఉన్నత పాఠశాలకు చెందిన జీ. కోటేశ్వరరావు (122) ఎం. కీర్తన (116) ఎల్ ఝాన్సీ రాణి (97) అత్యధికంగా కై వసం చేసుకున్నారు. పరీక్షను కేజీబీవీ ప్రిన్సిపల్ కె. సరళ కుమారి, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.



చీరాల తహశీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న తహశీల్దార్



పర్చూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



కొరిశపాడులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దళిత నేతలు

మహోన్నతమైనది భారత రాజ్యాంగం

- ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చీరాల/చీరాల టౌన్/చీరాల రూరల్/చీరాల అర్బన్/వేటపాలెం: పీడిత జాతులు, అణగారిన, బడుగు, బలహీన వర్గాల సంక్షేమాభివృద్ధి కోసమే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశారని.. మహోన్నతమైంది మన భారత రాజ్యాంగం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం చీరాల తహశీల్దార్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ కేవలం ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసమే రాజ్యాంగం రాయలేదని, పీడిత జాతులు, అణగారిన, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసమే రాజ్యాంగాన్ని రాశారన్నారు. రాజ్యాంగ నిర్మాతను ప్రతిఒక్కరూ స్మరించుకుని ఆయన అడుగుజాడల్లో పయనించాలని సూచించారు. కార్యక్రమంలో డిటీ పి.సురేష్ బాబు, ఆర్‌ఐలు సీహెచ్.శేఖర్, డి.అర్జున్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

■ స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజిలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు, కాలేజి కరస్పాండెంట్ శీలం విద్యా సాగర్, ఎజ్రా, జయశీలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

■ చీరాల స్థానిక శాఖ గ్రంథాలయంలో అంబేడ్కర్‌కు నివాళులర్పించి రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ డి.ధనమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

■ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని వేటపాలెం మండల పరిధిలోని అక్కాయిపాలెం, పాపాయిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారి ఐ కాశీవిశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

■ చీరాల మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఉడ్‌నగర్‌లోని విజ్ఞాన భారతి జూనియర్ కళాశాలలో రాజ్యంగ దినోత్సవం, వరకట్న వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కరస్పాండెంట్ టి. రోశయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో న్యాయవాదులు శ్రీకాంత్ ఠాకుర్, అమృత్ కుమార్, సతీష్ రెడ్డి, సిరాజ్, ఈశ్వరిరెడ్డిలు పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.

రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలి..

బల్లికురవ/జే.పంగులూరు/మేదరమెట్ల/అద్దంకి/అద్దంకి రూరల్: ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మనదేశ సంపదని.. దీనిని మనందరం గౌరవించుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. అద్దంకి పట్టణంతోపాటు మండలంలో ఆదివారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా పోలీస్ స్టేషన్‌లో సీఐ రమేశ్ ఆధ్వర్యంలో రోటరీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు చిన్ని మురళీ కృష్ణ, కట్టా రామకోటేశ్వరరావు డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ వీ మోహనరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అద్దంకి, సంతమాగులూరు గ్రంథాలయంలో లైబ్రేరియన్ విజయభాస్కరరెడ్డి, సువర్ణారావు ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

■ అంబేడ్కర్ రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును రిపబ్లిక్ డేగా నిర్వహించనట్లే నవంబర్ 26 రాజ్యాంగం అమోదించిన రోజును కూడా అధికారికంగా నిర్వహించాలని మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు అంకం కిరణ్ కుమార్ అన్నారు. ఈసందర్భంగా అద్దంకిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించి దాని రక్షణకు తోడ్పడినప్పుడే దేశభక్తిని చాటుకున్నట్లు అవుతుందని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. కొరిశపాడు మండల అంబేద్కర్ దళిత సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు డీ.ఆంజనేయులు, రిసోర్స్ సెంటర్ రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. బీఎస్పీ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మందా జోసఫ్, ఏజీపీ వై రమేష్‌బాబు, అల్లాడి ఆంజనేయులు, అంకమ్మరావు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిరస్మరణీయుడు..

చినగంజాం/కారంచేడు/యద్దనపూడి/మార్టూరు: అంబేడ్కర్ రాజ్యాంగం రచించి చిరస్మరణీయుడయ్యారని పలువురు నాయకులు పేర్కొన్నారు. రాజ్యంగ ఆమోద దినోత్సవం సందర్భంగా పర్చూరు బొమ్మల సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రచించిన భారత రాజ్యాంగాన్ని ఉన్నది, ఉన్నట్లుగా అమలు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. ముందుగా స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో రాజ్యంగ ఆమోద దినోత్సవాన్ని నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జంగా అనిల్, కూరాకుల ఇస్సాక్, జూపూడి రోశయ్య, ముప్పాళ్ల రాఘవయ్య, కట్టారత్నరాజు, నూతలపాటి బలరాం, బండి రాంబాబు, అల్లడి చెన్నయ్య, పలతోటి లాజర్, నరసింహారావు, కట్టే ప్రభుదాసు, కొల్లా శ్రీహరి, ఆకుల హేమంత్, కుక్కపల్లి నాగేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

■ చినగంజాం శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ అళహరి మోహన లక్ష్మీ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో జేవీవీ మండల అధ్యక్షుడు ఎస్ నరసింహారావు, వై రామాంజనేయులు, ఆర్ పోతురాజు, ఎస్ శ్రీహరి, జీవీ రాఘవరెడ్డి విద్యార్థినులు పాల్గొన్నారు.

■ ఇంకొల్లు మండలం ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పోపూరి శేషగిరిరావు, పాఠశాల హెచ్‌ఎం పిడవర్తి పేరిరెడ్డి రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్, అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

మార్టూరు: మార్టూరు స్టేషన్‌లో మార్టూరు సీఐ పీ అక్కేశ్వరరావు, ఎస్‌ఐ ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత బీ ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిబ్బందితో కలిసి రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు అవుతామంటూ ప్రతిజ్ఞ చేశారు. జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి గద్దం మస్తాన్‌వలి ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ నగర్ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలిచేది ఫ్యానే



రావినూతలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణచైతన్య

- ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

మేదరమెట్ల: ఎన్నికలు ఎప్పుడొచ్చినా మరలా వచ్చేది సీఎం జగన్ మోహన్‌రెడ్డినే అని ఏపీ శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 323 రోజు ఆదివారం కొరిశపాడు మండలంలోని రావినూతల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ప్రజలకు బుక్‌లెట్ అందజేశారు. రానున్న రోజుల్లో మరెన్నో ప్రజలకు ఉపయోగకరమైన పథకాలను అందించాలంటే మరలా జగన్ మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షాలు చెప్పే అబద్ధాలను నమ్మకూడదని లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయవీణ, మండల పార్టీ అధ్యక్ష్యుడు రావి శ్రీధర్, నాయకులు, పార్టీ శ్రేణులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వెంకటేష్ త్వరగా కోలుకోవాలని పూజలు



శివాలయంలో పూజలు చేస్తున్న పార్టీ నాయకులు

వేటపాలెం: చీరాల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరుతూ శివాలయంలో పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆణుమల్లిపేటలోని శివాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశామన్నారు. కార్యక్రమంలో రామన్నపేట ఉపసర్పంచ్ దంత వెంకట సుబ్బారావు, మండల ఉపాధ్యక్షుడు అందే కృష్ణ, జంగిలి రామారావు, జిల్లా కార్యదర్శి దంతం హనుమం తరావు, మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ ఖాదర్, జిడుగు మస్తాన్, పృథ్వీ చంద్రమోహన్, అందే రాజేష్, బుద్ధి రవి, బొడ్డు నాగమల్లేశ్వరరావు, దేశాయిపేట కార్యదర్శి . శ్రీనివాసరావు, గుత్తి శ్రీనివాస్‌బాబు పాల్గొన్నారు.

మేధాశక్తి ద్వారా బాలబాలికలకు ఏకాగ్రత



విద్యార్థులతో మొక్కలు నాటిస్తున్న జేవీవీ నాయకులు

అద్దంకి రూరల్: మేధాశక్తి కార్యక్రమం ద్వారా బాలబాలికలకు చదువుల పట్ల ఏకాగ్రత, సమాజం పట్ల అవగాహన కల్పించి వారి భవిష్యత్ తీర్చిదిద్దవచ్చని జనవిజ్ఞాన వేదిక బాపట్ల జిల్లా కార్యదర్శి తంగా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానిక చైతన్య బధిరుల పాఠశాలలో జేవీవీ ఆధ్వర్యంలో మేధాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందజేశారు. సీజనల్ వ్యాధులు సోకకుండా హోమియో వైద్యుడు కావూరి రఘుచంద్ మాత్రలు అందజేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు. కార్యక్రమంలో జేవీవీ గౌరవాధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు, పూనూరి ఆరోగ్యం, పీ. సురేంద్ర, శ్రీకాంత్, దస్తగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

బల్లికురవలో సెమీ క్రిస్మస్ వేడుకలు



సెమీ క్రిస్మస్ వేడుకల్లో కొవ్వొత్తులతో ప్రదర్శన

బల్లికురవ: సర్వమానావళికి లోకరక్షకుడు యేసు క్రీస్తు అని బల్లికురవ బాపిస్ట్ చర్చి పాస్టర్ బండారు సురేష్ కుమార్, సంగీత మాధురి అన్నారు. క్రిస్మస్ నెల ఆరంభంలో భాగంగా శనివారం రాత్రినుంచి ఆదివారం సాయంత్రం వరకు బల్లికురవ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా భారీ కేక్ కట్ చేసి అనంతరం కొవ్వొత్తులను ఏసు నామంతో ప్రార్ధనలు చేశారు. చెన్నుపల్లి నక్కబొక్కలపాడు, కొణిదెన, కొప్పరపాలెం, వల్లాపల్లి వైదన, కూకట్లపల్లి కొప్పరపాడు గ్రామాల్లో కూడా సెమీ క్రిస్మస్ వేడుకలకు అంకురార్పణ చేశారు.

అద్దంకి రూరల్: ఆగాపే క్రైస్తవ సంగీత బృందం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. గాయకుడు చింతా రమేష్ క్రిస్మస్ గీతాలను పాడి అలరించారు. ఆగాపే మ్యూజిక్ టీమ్ మొదటి వార్షికోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎస్‌హెచ్‌వో రమేష్‌బాబు, ఎస్సై వెంకటేశ్వర్లు, జ్యోతి రమేష్‌బాబు, మ్యూజిక్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

764 మందికి వైద్య పరీక్షలు



షుగరు వైద్య శిబిరానికి హాజరైన రోగులు

చీరాల టౌన్: సమాజ సేవ, ఆధ్యాత్మిక, ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి ప్రతి ఒక్కరికి సేవ చేయడమే శ్రీరామానంద సరస్వతి ట్రస్ట్ లక్ష్యమని ఆశ్రమం మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. ఆదివారం మండలంలోని వాడరేవు గ్రామంలోని రామానంద సరస్వతి ఆశ్రమంలో నిర్వహించిన ఉచిత మెగా షుగరు వ్యాధి శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో బాపట్ల, గుంటూరు జిల్లాల్లోని పలు నియోజకవర్గాలకు చెందిన నిరుపేదలు 764 మంది రోగులకు డాక్టర్ రాజరాజేశ్వరి, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ లలిత ప్రకాష్‌లు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రగడ కోటయ్యకు ఘన నివాళి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం



కోటయ్య విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్సీ సునీత

చీరాల: ప్రజాబంధు ప్రగడ కోటయ్య 28వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాల నియోజకవర్గం ఏర్పాటు అయిన తర్వాత తొలి ఎమ్మెల్యేగా ఎన్నికై వ్యవసాయ రంగానికి పంపింగ్ స్కీం, ఉపాధి కోసం స్పిన్నింగ్ మిల్లు, విద్యార్థుల కోసం కాలేజీ ఏర్పాటు చేసి చీరాల ప్రాంత అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారన్నారు. చేనేతలతో పాటు అన్ని వర్గాలకు న్యాయం చేశారన్నారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ మెంబర్ అవ్వారు ముసలయ్య, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఎస్.అనిల్, జిల్లా కార్యదర్శి బండారు శివపార్వతి, దామర్ల శ్రీకృష్ణ, మాజీ సర్పంచ్ చుండూరి వాసు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. అలానే ప్రగడ కోటయ్య వర్ధంతి సందర్భంగా చీరాల గడియార స్తంభం సెంటర్‌లో ఏర్పాటు చేసి కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మల్లెల బుల్లిబాబు, ఆదినారాయణ, శ్రీను, దామిశెట్టి శ్రీనివాసరావు, అవ్వారు మోహనరావు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవకులకు పురస్కారాలు



పురస్కారం అందుకుంటున్న నాగిరెడ్డి



పురస్కారం అందుకుంటున్న నాగమల్లేశ్వరరావు

కారంచేడు/చినగంజాం: మండలంలోని యర్రంవారిపాలెం గ్రామానికి చెందిన మదర్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు మున్నంగి నాగిరెడ్డికి ఉత్తమ జాతీయ సేవా పురస్కారం లభించింది. ఆదివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డు బహూకరించారు. మన్నం ఫౌండేషన్ అధ్యక్షుడు కళ్యాణచక్రవర్తి అధ్యక్షతన జయజయ సాయి ట్రస్ట్ అధినేత పూసపాటి బాలాజీ చేతుల మీదగా అవార్డు తీసుకున్నానన్నారు. వివిధ కార్యక్రమంలో షేక్ ఖాదర్, నాగమల్లేశ్వరరావు, సమీరా, మధుసూదనరావు, సుబ్బారావు, ఆర్ నాగేశ్వరరావు, పలు సేవా సంస్థల అధిపతులు పాల్గొన్నారు.

■ జయజయసాయి జాతీయ ఉత్తమ సేవా పురస్కారం 2023ను సోపిరాల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సిద్ధం నాగమల్లేశ్వరరావును ఎంపిక చేసి అందజేశారు. 22 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అవార్డు గ్రహీత నాగమల్లేశ్వరరావు తెలిపారు.

20 మద్యం బాటిళ్లు స్వాధీనం

సంతమాగులూరు (అద్దంకి రూరల్): అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో ఆదివారం సాయంత్రం ఎస్సై శివకుమార్ అందిన సమాచారం మేరకు సిబ్బందితో దాడి నిర్వహించగా అక్రమంగా మద్యం నిల్వ ఉంచి అమ్మకాలు నిర్వహిస్తుండగా 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిందుతుడిని అదుపులోకి తీసుకున్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు

- తీరంలో కార్తీక పౌర్ణమి స్నానాలు

చీరాల టౌన్: కార్తీక మాసంలో పౌర్ణమి సముద్ర స్నానాలకు ప్రత్యేక ఉంది. ఆదివారం పౌర్ణమిని పురస్కరించుకుని చీరాల వాడరేవు సముద్ర తీర ప్రాంతాల్లో ప్రజలు పుణ్య స్నానాలు ఆచరించి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి పౌర్ణమి రావడంతో భక్తులు వాడరేవు తీరానికి చేరుకుని స్నానాలు ఆచరించారు. చీరాల వాడరేవు తీర ప్రాంతానికి బాపట్ల జిల్లాలోని అద్దంకి, పర్చూరు, పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట, నర్సరావుపేట, సత్తెనపల్లి, తదితర నియోజకవర్గాల నుంచి భక్తులు సముద్ర స్నానాలకు వాడరేవుకు వచ్చారు. మహిళలు సముద్రపు ఒడ్డున ఇసుకతో శివలింగాలను తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీరం ఒడ్డున ఉన్న ఆంజనేయస్వామితో పాటుగా గ్రామంలోని కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం మధ్యాహ్నం వరకు కార్తీక పౌర్ణమి ఉండటంతో వాడరేవు, తదితర తీర ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా డీఎస్పీ ప్రసాదరావు పర్యవేక్షణలో సీఐలు సోమశేఖర్, శేషగిరిరావు, రూరల్ ఎస్సై పి.జనార్ధన్, మెరైన్ ఎస్సై పసుపులేటి సుబ్బారావు, ఏఆర్, సివిల్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. రూరల్ ఎస్సై జనార్దన్ ఆధ్వర్యంలో పోలీస్ అవుట్‌పోస్టుతో పాటుగా గజ ఈతగాళ్లతో ప్రత్యేక చర్యలు చేపట్టారు. పంచాయతీ సెక్రటరీ రామసుబ్బారెడ్డి తీరం ఒడ్డున భక్తులు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు, మంచినీటి వసతిని కల్పించారు. ఓడరేవు లో సముద్ర స్నానాలు సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించిన బాపట్ల డీపీవో రాంబాబు పరిశీలించారు.



వాడరేవు సముద్ర తీరంలో స్నానాలు ఆచరిస్తున్న భక్తులు



పేరాల మదనగోపాలస్వామి ఆలయంలో జ్వాలాతోరణం



పర్చూరులో కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

సముద్ర తీరంలో ఏర్పాట్ల పరిశీలన..

వేటపాలెం: కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల సముద్ర స్నానాలకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. రామాపురం సముద్రం తీరాన్ని డీపీఓ దాసరి రాంబాబు ఆదివారం పరిశీలించి ఏర్పాట్లుపై అదికారులను అడిగి తెలుసుకున్నారు. రామాపురం, కఠారివారిపాలెం, పొట్టి సుబ్బయ్యపాలెం, ఊటుకూరి సుబ్బయ్యపాలెం రామచంద్రాపురం, సముద్ర తీరాలకు పౌర్ణమి సందర్భంగా సోమవారం అత్యధిక సంఖ్యలో కార్తిక స్నానాలు ఆచరించడానికి భక్తులు తరలివస్తారు.

ఆకట్టుకున్న జ్వాలా తోరణాలు..

చీరాల/వేటపాలెం/చీరాల అర్బన్: పట్టణంలోని మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ వద్ద చీరాల వైశ్య వారధి స్ఫూర్తితో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్తీక వనసమారాధనలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వాణిజ్య విభాగం అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, చిన్ని లీలాధరరావు, వలివేటి మురళీకృష్ణ, ఎం.రాఘవేంద్రరావు, రాఘవరావు, పొట్టి శ్రీనివాసరావు, పోలిశెట్టి వేణు, వేముల భరత్,మువ్వల వెంకటరమణ, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, గురుప్రసాద్, తులబందు సురేష్, వేముల చంద్రశేఖర్, శ్రీరాం బుజ్జి, సంకా రవి, కౌన్సిలర్లు మామిడాల రాములు, మల్లెల లలిత తదితరులు పాల్గొన్నారు. పేరాలలోని గోలి సదాశివరావు కళ్యాణ మండపంలో చీరాల, పేరాల, ఈపూరుపాలెంలోని గోలి వారి వంశీయుల కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

బల్లికురవ: కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని చెన్నుపల్లి గంగా పార్వతి సమేత పరుసవేదీశ్వరస్వామి ఆలయంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలతోపాటు ప్రత్యేకంగా అలంకరించారు.

పర్చూరు (చినగంజాం): పర్చూరులో కార్తీక దీపోత్సవాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా సాయిబాబా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. మహిళా భక్తులు బాబా పాలరాతి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించడంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు.